# ప్రతి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి

- పురపాలికల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు
- టీయూఎఫ్ఐడిసి చైర్మన్ ఆధ్వర్యంలో 43వ బోర్డు సమావేశం
- టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్25:**రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అందుబాటులో ఉన్న నిధులను సమర్ధవంతంగా వినియోగించుకుని, ప్రతి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడిసి) చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని టీయూఎఫ్ఐడిసి కార్యాలయంలో ఆయన అధ్యక్షతన 43వ బోర్డు సమావేశం జరిగింది. గత సంవత్సర కాలంగా సాధించిన ప్రగతిని, ముఖ్యంగా అమృత్ 2.0 మరియు జీ.వో 51 ద్వారా మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఈ సమావేశంలో సమీక్షించారు.ఈ కార్యక్రమాలకు సంబంధించిన అధికారిక అంచనాలు, పెట్టుబడులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.... భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి టీయూఎఫ్ఐడిసి వీసీ,ఎండీ డాక్టర్ టి.కే.శ్రీదేవి(ఐఏఎస్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాయాంక్ మిట్టల్ (ఐఏఎస్),డీటీసీపీ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ఇంజనీరింగ్ చీఫ్ భాస్కర్ రెడ్డి,అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఫాల్గున్ కుమార్,ఫైనాన్స్ మేనేజర్ సుబ్బారావు, కంపెనీ సెక్రటరీ టి.సుబ్బారావు,ఇంజనీరింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు.